

08 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | 03 నవంబర్ 2023 | www.navatelangana.com

రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

- విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్



8లో...

భద్రాచలం మొబైల్ కోర్టు జడ్జిని విధుల నుంచి తొలగించాలి

- కలెక్టర్, పీఓలకి ఆదివాసీ నేతల ఫిర్యాదు

6లో...





గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

అమెరికా ప్రభుత్వం అండతో పాలస్తీనా గాజాలపై ఇజ్రాయిల్ దేశం వరస దాడులు కొనసాగిస్తోందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని వెంటనే నిలువరించాలని, యుద్ధ విరమణ పాటించేలా చేయాలని అన్నారు. గురువారం ఖమ్మం త్రీ టౌన్ లోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనాకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి. యుద్ధం వద్దు, శాంతి కావాలి. ఇజ్రాయిల్ దాడులు నశించాలి అని నినదిస్తూ భారీ ప్రదర్శన కొనసాగింది. అనంతరం గాంధీచౌక్లో సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా తమకంటూ నివాస స్థలం లేక శరణార్థులుగా తిరుగుతున్న యూదులకు దయార్ద్ర హృదయంతో పాలస్తీనా ప్రజలు వారికి ఆశ్రయాన్ని కల్పించి కొంత భూభాగాన్ని ఇస్తే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల అండతో యూదులు పాలస్తీనాను కొంచెం కొంచెంగా ఆక్రమించుకుంటూ నేడు పాలస్తీనాలో దాదాపు 75 శాతం భూభాగాన్ని ఆక్రమించారని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదుల అండతో మొత్తం పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించాలని, పాలస్తీనీయులను ఆ దేశం నుండి బయటకు వెళ్ళగొట్టాలని లేదా అంతమొందించాలని భావిస్తుందని అన్నారు. ఈ ప్రదర్శన సభలో అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు హెచ్. పీరయ్య నల్లమాస వీరస్వామి,రవి, లక్ష్మీనారాయణ, హెచ్. వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, ఆవాజ్ నాయకులు ఎస్కే.బాబు, ఎస్కే.కాసిం, ఐద్వా నాయకులు పత్తిపాక నాగసులోచన, భూక్య సుభద్ర, కెవిపిఎస్ నాయకులు ఎస్కే..సైదులు, మాగి భద్రయ్య, పి.జార్జి, డివైఎఫ్ఐ నాయకులు శీలం వీరబాబు పాల్గొన్నారు.

సర్వం సిద్ధం

నేటి నుంచి నామినేషన్లు

- ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు స్వీకరణ



నవతెలంగాణ-ఖమ్మం రూరల్

నామినేషన్ల పర్వానికి అధికారులు సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం ఉదయం అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభ్యర్థులు అయితే వారికి నియోజకవర్గ ఓటరు ఒక్కరూ ప్రతిపాదించాలి. నామినేషన్ దాఖలుకు ఆర్ఓ కార్యాలయానికి అభ్యర్థితో పాటుగా మరో నలుగురికి అవకాశం కల్పిస్తారు. స్వతంత్ర అభ్యర్థి అయితే పది మంది నియోజకవర్గ ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుందని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఆర్ఓ కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి అక్కడి నుంచి అభ్యర్థులు నడుచుకుంటూ రావాల్సి ఉంటుంది. ర్యాలీగా వచ్చే వారు 200 మీటర్ల దూరంలోనే నిలిపివేయాలి. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు రూ.10వేలు నగదు రూపంలో కానీ, చలానా రూపంలో కానీ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే కుల ధ్రువపత్రాలు సమర్పించి, రూ 5 వేలు డిపాజిట్ చేయాలి. నామినేషన్ సందర్భంగా అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే వాటి నివృత్తి కోసం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలుకు ఆరు రోజులే గడువు ఉందని, మధ్యలో ఆదివారం సెలవు రోజు నామినేషన్లు స్వీకరించరు.

మిగతా 3లో...

ఇన్ఫార్మర్ నెపంతో హత్య

నలుగురిని చంపిన మావోయిస్టులు

నవతెలంగాణ -చర్ల

పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో నలుగురు ఆదివాసీలను మావోయిస్టులు హత్య చేశారు. సరిహద్దు ఛత్తీస్గఢ్ లోని కాంకేర్, బీజాపూర్ జిల్లాల్లో పదునైన ఆయుధంతో అత్యంత కిరాతకంగా గురువారం చంపారు. కాంకేర్ జిల్లా మోరండి గ్రామానికి చెందిన కుల్లే కట్టామి (35), మనోజ్ కొవాచి (22), దుగ్గే కొవాచి (27)లను మావోయిస్టులు హతమార్చారు. ఈ ముగ్గురూ మహారాష్ట్ర పోలీసుల యాంటీ నక్సల్స్ యూనిట్ 'సీ-60'కి ఇన్ఫార్మర్లుగా

మిగతా 3లో...



అక్రమ మద్యం నిరోధానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-2523

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం నిరోధానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-2523 విరిట్ యాప్ నెలకొల్పడం జరిగిందని ఖమ్మం డివిజన్ ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ మద్యం నిల్వలు, అమ్మకాలు, సరఫరాకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. అలాగే, మద్యం బాటిళ్లు సక్రమమైనవా లేదా అని తెలుసుకోవడానికి ప్లే స్టోర్ నుండి విరిట్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా కోరారు. మద్యం బాటిళ్ల లేబుల్స్ పైన గల బార్ కోడ్ ను స్కాన్ చేస్తే అవి ఏ షాప్ నుండి వచ్చాయో తెలుస్తాయని తద్వారా సుంకం చెల్లించని మద్యం లేదా అక్రమ మద్యం ను నిరోధించడానికి సహాయపడుతుందని తెలిపారు.

ఎండిన పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు
- ఎండిన పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం

4లో...



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే : కందాళ ఉపేందర్ రెడ్డి

8లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
02
ఖమ్మం
శుక్రవారం | నవంబర్ 03 2023 | www.navatelangana.com

బుడగ జంగాలతో నాకు ఆత్మీయ అనుబంధం

ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

గత 30 ఏండ్లుగా బుడగ జంగాలతో నాకు ఆత్మీయ అనుబంధం ఉందని, అందుకే గత ఎన్నికల్లో కార్పొరేటర్‌గా అవకాశం ఇచ్చి మీ గౌరవాన్ని నిలబెట్టాను అని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని పలు 21, 22, 24 వ డివిజన్‌లో బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇన్ని సంవత్సరాలు నాతో ఉన్న మీరు ఈ 28 రోజులు నాకోసం పూజలు చేయండి, కష్టపడండి భవిష్యత్తులో కూడా మీ గౌరవాన్ని ఇనుమడింపజేసి, మీ అభివృద్ధికి పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, నాగండ్ల దీపక్ చౌదరి, కోటయ్య రాజు, దొడ్డ అశోక్, పాలకుర్తి నాగేశ్వరరావు, వడ్డెబోయిన నర్సింహారావు, తాళ్లూరి హనుమంతరావు, సిరిగిరి పుల్లయ్య, యండీ.అలీఖాన్, కారం సామేలు, తేజావత్ కోటయ్య, సంపంగి నారాయణ, సహదేవ రాజు, కొండపల్లి వీర్ల వెంకన్న, సింగపూర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా షాజహాన్

నవతెలంగాణ-బోనకల్



కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన షేక్ షాజహాన్‌ని నియమించినట్లు మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు షాజహాన్‌కి జిల్లా కేంద్రంలో ఆయన నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తనను మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించిన సీఎల్పీ నేత, కాంగ్రెస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లుభట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. మధిర నియోజకవర్గంలో మల్లుభట్టి విక్రమార్క విజయం కోసం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

వాసిరెడ్డి రామనాథం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మధిర

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పుట్టినరోజు సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ రామనాథం దంపతులను పూలమాల, దుశ్శాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో .టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఖమ్మం టిడిపి పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర పట్టణ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మధిర రూరల్ మండలాధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొంగర నాగేశ్వరరావుకు నివాళి

నవతెలంగాణ-మధిర

మల్లవరం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మండదపు రామారావు మామ కొంగర నాగేశ్వరరావు దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏనుగు వెంకటేశ్వర్లు, మండదపు రాణి , జిల్లా సమితి సభ్యులు చావ మురళి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మచ్చ పద్మ, మండదపు ప్రవంతి తదితరులు హాజరై నాగేశ్వరరావుకి నివాళ్లర్పించారు.

రామారావు మృతికి బీఆర్ఎస్ నాయకుల నివాళి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో కర్నాటి హరోను (రామారావు) (55) గుండె పోటుతో మరణించారు. బిఆర్ఎస్ నాయకులు రామారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహనరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ, పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, ఏదునూరి శ్రీనివాసరావు, మాదినేని దుర్గా ప్రసాద్, మరికంటి శివ, దోతెబోయన గోపి, అదురి ప్రేమ్ కుమార్, ముల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం

వరంగల్‌లో వడ్డేపల్లిలో గల రా కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి రాష్ట్ర అదనపు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అపార అనుభవం కలిగి తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సర్కిల్ సెక్రటరీగా విస్తృతమైన సేవలు అందించి ఇప్పుడు ఖమ్మంరూరల్ డివిజన్ కార్యాలయంలో టెక్నికల్ విభాగంలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న వేమిరెడ్డి సుధాకర్ రెడ్డిని రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్నందుకుగాను ఖమ్మం జిల్లా తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గస్థాయి సమావేశం

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని జానకిపురం గ్రామంలోని తేజ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం మధిర నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం మధిర నియోజకవర్గ ఇంచార్జి చింతలచెరువు కోటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మధిర నియోజకవర్గంలోనే ఎర్రుపాలెం, మధిర బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలకు చెందిన మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని

నవతెలంగాణ-బోనకల్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండల ఎన్నికల కార్యాలయాన్ని మండల కేంద్రంలో గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, తరపున తాము ఒక దఫా ఎన్నికల ప్రచారాన్ని పూర్తిచేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ కార్డులను కేవలం 100 రోజుల వ్యవధిలోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వ మోసాలను గమనించారని కాంగ్రెస్‌కు ఎప్పుడు ఓట్లు వేయాలా అని ఆలోచిస్తున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కలకోట సొసైటీ చైర్మెన్ కర్నాటి రామకోటేశ్వరరావు బోనకల్, మధిర కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, సూరం శెట్టి కిషోర్, కాంగ్రెస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు చేబ్రోలు రమాదేవి, మహిళా మండల అధ్యక్షురాలు అమరేసి ప్రమీల, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిరావుకి నందిని పరామర్శ

మధిర : మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సిరిపురం వాసి మండలపు తిరుపతిరావును సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, పాటిబండ్ల సత్యం బాబులతో కలిసి గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆమె అన్నింటికీ తామున్నామని భరోసా కల్పించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన ఆమె అవసరమైన మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, దారా బాలరాజు, రాజేంద్రలతో పాటు పలువురు ఉన్నారు.

కాంగ్రెస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలుగా రమాదేవి

బోనకల్ : కాంగ్రెస్ మధిర డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చేబ్రోలు వెంకటేశ్వరరావు సతీమణి చేబ్రోలు రమాదేవిని నియమిస్తున్నట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని ప్రకటించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయాన్ని మల్లు నందిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమాదేవిని కాంగ్రెస్ మహిళ మధిర డివిజన్ అధ్యక్షురాలుగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రమాదేవి విలేకరులతో మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గ వ్యాపితంగా ఈ ఆరు గ్యారెంటీ కార్డుల లక్ష్యాలను మహిళలందరికీ చేరవేసే విధంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

రైలు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ - బోనకల్

బంధువుల ఇంట్లో జరిగే ఓ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి వచ్చి రైలు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి బోనకల్లు రైల్వే స్టేషన్‌లో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన సిరిగిరి భారతి (65) గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులో కుటుంబంతో నివాసం ఉంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం తమ బంధువుల దశదినకర్మకు వెళ్లేందుకు హైదరాబాదులో బుధవారం గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. తాను వస్తున్న విషయాన్ని జానకిపురంలోని బంధువులకు సమాచారం అందించింది. బోనకల్ రైల్వే స్టేషన్‌లో గోల్కొండ దిగింది. అయితే అదే సమయంలో ఓ మహిళ తనను రెండవ ప్లాట్ ఫామ్ వైపు పంపించమని కోరగా ఆమెను రెండో ప్లాట్ ఫారం వరకు పంపించి తిరిగి ఆమె ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ వైపు నడుచుకుంటూ వస్తుంది. ఈ క్రమంలో ఖమ్మం వైపు నుంచి వస్తున్న ఎక్స్‌ప్రెస్ భారతిని ఢీ కొట్టింది. దీంతో భారతి మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఇంటి లిఫ్ట్ ప్రమాదంలో రమాదేవికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - బోనకల్

మండల కేంద్రంలో ఇంటి లిఫ్ట్ ప్రమాదంలో మహిళా కాంగ్రెస్ మధిర డివిజన్ నూతన అధ్యక్షురాలు చేబ్రోలు రమాదేవి తీవ్ర గాయాలు పాలయ్యారు. మండల కేంద్రంలోని పిల్లల కాంగ్రెస్ నాయకుడు పిల్లల మరి నాగేశ్వరరావు ఇంటి పక్కనే గురువారం కాంగ్రెస్ మండల ఎన్నికల కార్యాలయాన్ని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని గురువారం ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు ఇటీవల నూతనంగా నిర్మించిన ఇంటిని చూసేందుకు మల్లు నందిని, చేబ్రోలు రమాదేవి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాలి దుర్గారావుతో పాటు మరికొందరు వెళ్లారు. అయితే రమాదేవి నడుచుకుంటూ మూడంతస్తుల పైకి వెళ్ళింది. అయితే మిగిలిన వారు లిఫ్టు ద్వారా పైకి వెళ్లారు. అనంతరం వారందరూ లిఫ్ట్ ద్వారా కిందికి వచ్చేందుకు లిఫ్ట్ ఎక్కారు. దీంతో రమాదేవి కూడా వారితో పాటు లిఫ్టింగ్ ఎక్కింది. పైనుంచి లిఫ్ట్ ద్వారా కిందకు వస్తుండగా మొదటి లిఫ్టు వరకు సక్రమంగా వచ్చిన లిఫ్టు ఆ తర్వాత ఒక్కసారిగా కుదుపు గురై నేరుగా కిందకు వచ్చి గుద్దుకుంది. దీంతో అందరూ కింద పడిపోయారు. ఈ సమయంలో రమాదేవి కింద పడిపోవడంతో కాలు మోకాలు చిప్ప దగ్గర ప్యాక్చర్ అయింది. వెంటనే కాంగ్రెస్ నాయకులు ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మోకాలు చిప్ప దగ్గర కాలు ప్యాక్చర్ అయిందని, ఐదు రోజులు అనంతరం సర్జరీ చేయించుకోవాలని లేనియెడల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు సూచించినట్లు రమాదేవి తెలిపారు.

బీఆర్ఎస్‌లో యువత చేరిక

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని స్థానిక 46వ డివిజన్లో కన్నం ప్రసన్న కృష్ణ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో దాదాపు 75 మంది యువత బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.వారికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో జ్ఞానేశ్వర్, దోసపాటి రాజ, మారపాక సందీప్, షరీఫ్, నరేష్‌తో పాటు మరో 75 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బొల్లేపల్లి విజయ్ కుమార్, డివిజన్ యువకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మరు

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండబాల

నవతెలంగాణ-చింతకాని

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ పథకాలను రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. చింతకాని మండల కేంద్రంలో బుధవారం రాత్రి నిర్వహించిన చింతకాని మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మధిర నియోజక వర్గంలో కమల్ రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, ఎంపీపీ పూర్ణయ్య, జడ్పీటీసీ కిషోర్, చింతకాని సర్పంచ్ బండి సుభద్ర, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేష్, మండల కన్వీనర్ పొనుగోటి రత్నాకర్ పాల్గొన్నారు.

సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

- స్వచ్ఛందగా తరలి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- 28 రోజులు బీఆర్ఎస్ శ్రేణులు కష్టపడాలి
- హరిప్రియ 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తుంది
- విలేకర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు, ఎంఎల్ఏ హరిప్రియ

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయంత చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్ఏ, అసెంబ్లీ అభ్యర్థిని హరిప్రియ, మహబూబబాద్ జెడ్పి ఛైర్‌పర్సన్ బిందు అన్నారు. ఐతా ఫంక్షన్ హాల్‌లోని ఎన్నికల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అంచనాలకు మించి ప్రజలు రావడం సంతోషకరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని టేకులపల్లి, ఇల్లందు, కామేపల్లి, గార్ల, బయ్యారం మండలాల నుండి ప్రజలు పెద్దయెత్తున స్వచ్ఛందంగా తరలివచ్చారని అన్నారు. సభ మండల పరిధిలోని సుదిమళ్ళ సమీపంలో సుమారు 4 కి.మీ దూరం ఉన్నప్పటికి కొందరు కాలి నడకన ప్రదర్శనగా వచ్చారని అన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చినప్పుడు ఎలా తండోపతండాలుగా వచ్చారో అలా ఉందన్నారు. 28 రోజులు కార్యకర్తలు,నాయకులు కష్టపడాలన్నారు. 50వేల మెజారిటీతో హరిప్రియ గెలుపు ఖాయమన్నారు. డిసెంబర్ 3న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మళ్ళీ సిఎం కేసిఆర్ అవుతారని అన్నారు. ఇల్లందు చరిత్రలో ప్రభంజనం అన్నారు.కొమరారం,బోడు మండలాలు ఏర్పాటు చేస్తామని సిఎం హామీ ఇవ్వడం సంతోషకరమని అలాగే తన బిబడ్డగా సంబోధించడం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం ఆనందంగా ఉందని ఎంఎల్ఏ హరిప్రియ అన్నారు.ఈ సమావేశంలో గ్రంథాలయా సంస్థ అధ్యక్షులు దిండిగాల రాజేందర్, ఎంపిపి చీమల నాగరత్నమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాని పాషా, కౌన్సిలర్లు, టిబీజికెఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు రంగనాధ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాదెళ్ళ శ్రీనివాస్, కన్వీనర్ మనోహర్ తివారి తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో సీపీఐ(ఎం) పోటీ

మాదినేని రమేష్

నవతెలంగాణ-కల్లూరు



అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నుండి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ తెలిపారు. గురువారం కల్లూరు మండల కమిటీ సమావేశాన్ని టి.వెంకటాపురం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ముదిగొండ అంజయ్య అధ్యక్షతన జరిగింది. మాదినేని రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన ఎత్తుగడలు, కాంగ్రెస్‌తో ఇప్పటి వరకు జరిగిన చర్చలపై మండల కమిటీలో చర్చించామన్నారు. మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, నాయకులు తన్నీరు క్రిష్టార్జునరావు, సామినేని హనుమంతరావు, వీరభద్రం పాల్గొన్నారు.

ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య..

మొదటి పేజీ తరువాయి





వనిచేస్తున్నందునే చంపామని ఘటనా స్థలంలో మావోయిస్టులు కరపత్రాలనం వదిలివెళ్లారు. బీజాపూర్ జిల్లా ఉసురు బ్లాక్ గల్గాంకు చెందిన ముచాకి లింగ (40)లను కూడా హత్య చేశారు. ఈ ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాల్లో మావోయిస్టుల ఆచూకీ కోసం భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తూ దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. కాగా ఈనెల 7వ తారీకు నుండి బీజాపూర్ దంతేవాడ సుకుమా జిల్లాలలో మొదటి విడత సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే పెద్ద ఎత్తున బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నాయి.



సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కమిషన్ నిఘా...

అన్ని ఆర్‌ఓ కార్యాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలను ఢిల్లీలోని ఎన్నికల కమిషన్ కేంద్ర కార్యాలయానికి అనుసందానం చేయబడి ఉంది. ఆర్‌ఓ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రత్యక్షంగా వీక్షించే ఏర్పాట్లు చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు నమ్మొద్దు

- మాజీ కార్పొరేటర్ జంజిరాల రాజేష్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



బీఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు నమ్మొద్దు అనిసీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్, మాజీ డైరెక్టర్ ఎప్పిడీసీ, రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జంజిరాల రాజేష్ అన్నారు. ఖమ్మం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రైతులకు బేడీలు వేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందని అన్నారు. కానీ విని ఎరగని రీతిలో చరిత్రలో చెప్పుకో దగ్గ విషయమని, రైతు రుణమాఫీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఉన్నంత స్వతంత్రం బీఆర్ఎస్ పార్టీ లో లేదని, రెండు పర్యాయాలు అజయ్ కుమార్ గెలుపు కోసం కృషి చేశానని గుర్తు చేశారు. అజయ్ కుమార్ ను కలవడానికి పోతే కలవకుండా చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఐదుగురు సీఎంలు బహిరంగ సభలో కూడా కేసీఆర్ జర్నలిస్ట్ అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వకుండా మాట తప్పారని అన్నారు. ఖమ్మం లో పదికి పది కాంగ్రెస్ రావడం ఖాయమని పొంగులేటి, తుమ్మల విజయం తథ్యమన్నారు. విలేకరుల సమావేశంలో కామ అశోక్ పాల్గొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని అన్నారు గూడెం, బిల్లుపాడు వ్యవసాయ మోటార్లకు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ రైతులు గురువారం ఏడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 15 రోజులుగా వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతుందన్నారు. కేవలం పగలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తూ రాత్రిపూట కరెంటు సరఫరా చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్రామారావు, కృష్ణారావు, మల్లారెడ్డి కొమ్మినేని రామారావు, దీవెన సీతారాముల తదితరులు పాల్గొన్నారు.

5న జిల్లా స్థాయి ఖోఖో జట్లు ఎంపిక

నవతెలంగాణ-కల్లూరు

ఈ నెల 5న ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఖోఖో జిల్లా జట్ల ఎంపికల నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సబ్ జూనియర్ ఖోఖో జిల్లా జట్ల ఎంపికలు బాలురకు ఏహెచ్ఎస్ పార్కలగండి దమ్మపేట, బాలికలకు కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తారు. సెలక్షన్ ఫర్ కన్వీనర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిపాటి నివేదత ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ఒరిజినల్ తీసుకొని రావలెను.

ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక బృందాల నిఘా

- పోలింగ్ ప్రవర్తనా నియమావళి ప్రకారమే నామినేషన్ స్వీకరణ

నవతెలంగాణ - అశ్వారావుపేట



ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారం, ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక బృందాల పర్యవేక్షణ, నిఘా పటిష్ఠంగా ఉంటుందని, ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు స్పష్టం చేశారు. ప్రచారంపై సంబంధిత శాఖల నుండి అనుమతి తీసుకోవాలని సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నామినేషన్ లు స్వీకరణ, పోలింగ్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు ఎలా నామినేషన్ దాఖలు చేయాలని, అందుకు అవసరమైన మద్దతుదారులు, దరఖాస్తు పూర్తి చేసే విధానాన్ని వివరించారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు రూ. 40 లక్షలు ఉంటుందనీ, ప్రచారంపై చేసే ఖర్చులు మొత్తం బ్యాంక్ ఖాతా ద్వారానే నిర్వహించాలని, రూ.10 వేలకు మించి నగదు చెల్లింపులు చేయవద్దని చెప్పారు. అంతకు మించి నగదు చెల్లించాల్సి వస్తే చెక్ లేదా బ్యాంక్ ద్వారానే చేయాలని తెలిపారు. వ్యక్తిగత దూషణలకు దిగవద్దని, సోషల్ మీడియా పైనా అధికారుల నిఘా ఉంటుందని, ఎన్నికల నియమావళిని అతిక్రమస్తే కేసులు తప్పదని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని, ఓటర్లను కూడా ప్రలోభాల కోసం ఇబ్బందులకు గురి చేసినా చర్యలు తప్పవని స్పష్టం చేశాడు. అనుమతులకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో పోలీస్ నోడల్ ఆఫీసర్,పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్,స్థానిక తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, సీ.ఐ కరుణాకర్, ఎస్.ఐ శ్రీశాంత్, ఎస్.ఎచ్.ఒ, ఎస్.ఐ శ్రీకాంత్, పలు రాజకీయ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థుల రాణింపు

నవతెలంగాణ-ఖమ్మం

మహాత్మా గాంధీ పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు గోపీచంద్, కృష్ణ తేజ అండర్ 14 రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య, పిఈటి రవి గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొంది. పోటీలు సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగాయి.

సీఎం సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



కల్లూరు : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూర్ మండలాల నుండి జనం భారీగా తరలి రావడంతో సభ విజయవంతం అయిందని వారికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. గురువారం కల్లూరులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొప్పన రామారావు ఇంటి వద్ద ఆ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ సీఎం సభని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక పార్టీ మెజార్టీతో గెలుపొందేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, బొప్పన రామారావు, కాటంనేని వెంకటేశ్వరరావు కార్యకర్తలు హాజరయ్యారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
H.M.O.P.No. 21 OF 2023

Between:
Bandi Sathish .....*Petitioner*
AND
Bandi Veera Kumari .....*Respondent*

NOTICE

To
Bandi Veera Kumari, W/o.Sathish, age 32 years, Occ: Household, R/o.H.No.7-8-143, New Gollagudem. N/o.H.No. 1-1-428/2. Brahmmagiri Gate, Sammithi Singaram, Manuguru, Bhadradri Kothagudem District.

That the petitioner filed the above HMOP against you. Inspite of summons sent to you, you are evading to receive the summons on one or other pretext. Take note that the above case is posted on 20-11-2023. If you fails to appear before this Hon'ble Court either person or through the counsel on 20-11-2023 at 10.30 AM the matter will be determined exparte.

//By Order of the Court//
S.BHANU PRIYA
Advocates for Petitioner
Kothagudem

Kothagedem
date: 03-11-2023

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఖమ్మం
ఓ.యస్. నెం. 1238/2023

బిట్వీన్:
1) వడియాల మమత
2) వడియాల హర్షవర్ధన్ @ యశ్వంత్ ...వాదులు
మరియు
1) వడియాల రాహుల్ రెడ్డి
2) ఎవరికి సంబంధించితే వారికి .....ప్రతివాదులు

నోటీస్

డి2) ఎవరికి సంబంధించితే వారికి

పైన తెలిపిన వాదులు మరియు ప్రతివాది నెం.1లు లేటు వడియాల పూర్ణకర్‌రెడ్డి భార్య మరియు కుమారులు అయి ఉన్నారు. లేటువడియాల పూర్ణకర్‌రెడ్డి గారు ది. 28-5-2015న మరణించినారు. వారికివాదులు మరియు ప్రతివాది నెం.1 లు తప్ప ఇతర లీగల్ వారసులు ఎవరూ లేరు. కావున వాదులను మరియు ప్రతివాది నెం.1 లను లేటు వడియాల పూర్ణకర్‌రెడ్డి గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టు వారి సందు డిక్లరేషన్ ఆఫ లీగర్ హెయిర్స్ దావాను దాఖలు పరిచినారు. ఇట్టి దావా ది. 20-11-2023న ఉ॥గం॥ 10:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు కాగలరు. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
కన్నెబోయిన నాగేశ్వరరావు,
ఊటుకూరి విజయలక్ష్మి,
వడ్లమూడి వెంకటేశ్వరరావు,
మాచర్ల నర్సింహారావు,
న్యాయవాదులు, ఖమ్మం
సెల్: 9440008047

ఓట్లకోసం దళితబంధును తీసుకురాలేదనడం అబద్ధం

- సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొండూరు

నవతెలంగాణ-సత్తుపల్లి



ఓట్లకోసం దళితబంధును తీసుకురాలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ అనడం పచ్చి అబద్ధమని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ అన్నారు. గురువారం సిద్దారం రోడ్డులోని ఆయన క్యాంపు కార్యాలయంలో సుధాకర్ విలేకర్లతో మాట్లాడారు. నిన్న కల్లూరులో జరిగిన బీఆర్ఎస్ సభలో కేసీఆర్ దళితుల పట్ల ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తామని ఎంతో గొప్పగా చెప్పుకొచ్చిన కేసీఆర్ ఆయనే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. దళితులకు 3ఎకరాల భూమి ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. 2021లో హుజురాబాద్ ఎన్నికల్లో దళితుల ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేసేందుకు తీసుకుకొచ్చిన పథకం దళితబంధు కాదా అన్ని కొండూరు ప్రశ్నించారు. కల్లూరు సభలో కేసీఆర్ మాట్లాడిన 35 నిమిషాల ప్రసంగంలో 20 నిమిషాలు దళితుల గురించే మాట్లాడారన్నారు. ఈ క్రమంలో నియోజకవర్గానికి మంజూరైన 1100 దళితబంధు యూనిట్లను ఇంత వరకు లబ్ధిదారులను ఎందుకు ఎంపిక చేయలేదన్నారు. గత నెల 29న వందలాది మంది దళితులతో కలిసి ధర్నా చేసిన కారణంగానే సత్తుపల్లి నియోజకవర్గానికి మొత్తం దళితబంధును ప్రకటించారన్నారు. దళిత సంఘాల నేత కృష్ణమాదిగను 3నెలల పాటు జైలుకు పంపి దళిత సమాజాన్ని కేసీఆర్ కించపర్చారన్నారు. గతంలో నేరెళ్లలో 10మంది దళిత యువకులపై అక్రమ కేసులు పెట్టి పోలీసులచేత చిత్ర హింసలకు గురిచేశారని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్తుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవిని ప్రభుత్వం దళితులకు కేటాయిస్తే ఆ పదవిని ఎమ్మెల్యే సండ్ర ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి ముత్తారెడ్డి, మందపాటి రవీంద్రరెడ్డి, ఉడతనేని అప్పారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయుడు రాఘవ, యంగల సురేశ్, దరావత్ నాగరాజు పాల్గొన్నారు.

భట్టి ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

నవతెలంగాణ-ముదిగొండ



సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచార రథంకు మండల పరిధిలో యడవల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు ప్రచార రథంను కాంగ్రెస్ జెండా ఊపి లాంఛనీయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4, 5 తేదీల్లో మండలంలో భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. 4న యడవల్లి, పాతలక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం, కట్టకూరు, మాదాపురం, 5న ముదిగొండ, వెంకటాపురం, గోకినేపల్లి, చిరుమర్రి, సువర్ణాపురం, మల్లన్నపాలెం, పమ్మి గ్రామాల్లో భట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. భట్టి ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, ప్రచార కమిటీ చైర్మెన్ మట్టా రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, మీడియా ఇన్చార్జిలు మల్లెల అజయ్ కుమార్, మహమ్మద్ అజ్గర్, భూక్య ధర్మానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వల్లూరి భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం

- బీఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో

- నా సత్తా నిరూపించుకునే సమయం వచ్చింది

- విలేకరుల సమావేశంలో ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి

నవతెలంగాణ-ఎర్రుపాలెం



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన ఉద్యమకారులకు కెసిఆర్ అన్యాయం చేశారని, కేటీఆర్ మాటిచ్చి తనను మోసం చేశారని, తన ఆత్మ గౌరవాన్ని కించ పరిచి మాట మాత్రం చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీ మధిర అభ్యర్థిని నిలబెట్టారని మధిరలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నిలబడి నా సత్తా నిరూపించుకుంటానని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ సభ్యులు బొమ్మెర రామ్మూర్తి అన్నారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం నందు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో నిర్విరామ పోరాటం చేసి, లాఠీ దెబ్బలు తిని, కేసులను ఎదుర్కొని, జైలు గోడలను ముద్దాడడానని, సాధించిన తెలంగాణలో అవమానాలు, అవహేళనలు తప్ప తనకు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కారులని అణచి వేయడమే గాక, వారి ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా బీఆర్ఎస్ పార్టీ వ్యవహారశైలి ఉందన్నారు. ఎవరి ఇంటి ముందు ధర్నాలు, దిష్టిబొమ్మలు తగులబెట్టామో, వారే ఇప్పుడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా కేసీఆర్ కోటరిని నిర్మించుకున్నారని వాపోయారు. ఉద్యమం చేయడమే నా తప్పా అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికలలో భట్టి, కమల్ రాజు ఇద్దరు ఓట్లు అడగడం తప్పా మధిరకు చేసిందేమీ లేదని వారికి అధికారం పదవులే ముఖ్యమని విమర్శించారు. ఉద్యమరుడిగా నన్ను ఆశీర్వదించి నాకు ఒక్క అవకాశమివ్వాలని ప్రజలను అభ్యర్థిస్తానని తెలిపారు. ఈ నెల 4వ తారీఖు నామినేషన్ కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భారత జాగృతి మధిర నియోజకవర్గ కన్వీనర్ బొబ్బిళ్ళపాటి బాబురావు, ఉద్యమకారులు తాటి సురేష్ యాదవ్, అరవింద్, పవన్ కుమార్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపిన కేసీఆర్

ఎంపీ నామా నాగేశ్వరరావు

అదరించండి అండగా ఉంటా

వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

నవతెలంగాణ-కారేపల్లి



ఆంధ్రపాలకుల చేతులలో నలిగిన తెలంగాణ లోని పేద ప్రజల జీవితాల్లో కేసీఆర్ వెలుగు నింపారని ఎంపీ నామా నాగేశ్వరారవు అన్నారు. గురువారం వైరా నియోజవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ కారేపల్లి మండలంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌తో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చీమ్లాతండాలో ఎంపీ, ఎమ్మెల్యే, అభ్యర్థి మదన్‌లాల్‌కు ఘనస్వాగతం లభించింది. ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుస్తూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ మద్దతు కోరుతూ పర్యటన సాగింది. బోటితండా, బాలుతండా, పాత కమలాపురం, కొత్తకమలాపురం దుబ్బతండా, మేకలతండా, అనంతారం, రేగులగూడెం, రామకృష్ణారం గోవింద్‌తండా, మాధారం, చీమలవారిగూడెం, రొట్టమాకురేవు మంగళితండా, కొత్తతండాలో ప్రచారరధంతో ప్రచారాన్ని సాగించారు. ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మాట తప్పని వ్యక్తి అని అన్నారు. పేదల కోసం పరితపించే నేతను ఇంత వరకు చూడలేదన్నారు. బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ నిత్యం మీ వెంటే ఉండే వ్యక్తినని ప్రజాశీర్వాదం కోసం వచ్చానన్నారు. మేలు చేసిన వారిని ఎన్నటికి మరవనన్నారు. తనకు అండగా నిలబడాలని అన్ని తానై చూచుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యులు బానోత్ కుమార్, ఎంపీటీసీలు దారావత్ పాండ్యానాయక్, జడల వసంత, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మధిరలో బిఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

- లింగాల కమల్ రాజు

నవతెలంగాణ- ముదిగొండ



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం ముదిగొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందరపు వెంకన్న నివాసంలో గురువారం రాత్రి జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసారి మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.గ్రామ,గ్రామాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బలోపితం చేయాలన్నారు.మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ నిధులతోనే అభివద్ధి జరిగిందన్నారు.పల్లె పల్లెలో ప్రతి కార్యకర్త పార్టీ పథకాలను ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాంది పలకాలన్నారు. మూడోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ని గద్దెనెక్కించేంత వరకు ప్రతి కార్యకర్త విశ్రాంతి లేకుండా పని చేయాలన్నారు. లింగాల కమల్ రాజు తొలిత మండలపరిధిలో వల్లాపురం గ్రామంలో పర్యటించారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు లింగాల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గవెంకట్, ముదిగొండ గ్రామసర్పంచ్ మందరపు లక్ష్మీవెంకన్న, నాయకులు పచ్చా సీతారామయ్య, బంక మల్లయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, లంకెల బ్రహ్మారెడ్డి, తాటికొండ ఉపేందర్, రాయబారం ఉపేందర్, బంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క గెలిపించాలని కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

సిఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలపరిధిలో యడవల్లిలో ఎన్నికల ప్రచారం గురువారం విస్తతంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాల ఫలాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు వివరించారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో మల్లు భట్టి విక్రమార్కని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. కార్యక్రమంలో మధిర నియోజకవర్గ బిబ్లాక్ అద్యక్షులు కందిమల్ల వీరబాబు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, నాయకులు మహమ్మద్ అజ్గర్, వల్లూరి భద్రారెడ్డి, అయినాల నరసింహారావు, మల్లెల అజయ్ కుమార్, మట్టా రవీందర్ రెడ్డి, భూక్య ధర్మనాయక్, బుల్లెట్ బాబు, తుపాకుల యలగొండస్వామి, జెట్టి వినోద్, ఉప్పునూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అధికారంలోకి తీసుకొస్తాయ్

- బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దంపతులు

నవతెలంగాణ-సత్తుపల్లి



మేనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, డాక్టర్ రాగమయి దంపతులు అన్నారు. డాక్టర్ దంపతులు గురువారం సత్తుపల్లిలోని వారి క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గతంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దళితబంధును ఎరవేసి దళితుల ఓట్లను కొల్లగొట్టేందుకు కల్లూరులో జరిగిన బీఆర్ఎస్ సభలో కేసీఆర్ పదేపదే దళితబంధుపై ఊకదంపుడు ఉపన్యాసం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు లేరన్నారు. కేసీఆర్ నమ్మి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులందరిని మోసం చేశారని ఆరోపించారు. ఆఖరికి నాక్కూడా ఎమ్మెల్సీ సీటు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో డబ్బులు పంచకుండా పోటీచేసే దమ్ముందా అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు దయానంద్ దంపతులు సవాల్ విసిరారు. శుక్రవారం సాయంత్రం 5గంటలకు సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి సవాల్‌ను స్వీకరించాలని దయానంద్ అన్నారు. తెలుగువారి సంప్రదాయం ప్రకారం మాజీ ఎంపీ పొంగులేటి ఇంట్లో పెండ్లి శుభకార్యానికి ఆహ్వాన పత్రికలు ఇచ్చే క్రమంలో గిఫ్ట్‌గా గడియారాలు పంచిపెడితే దానిని కూడా కేసీఆర్ తప్పుపట్టడం సరికాదన్నారు. ఆయన సొంత డబ్బులతో కొనిచ్చిన గడియారాలపై రాజకీయం చేయడం సహేతుకం కాదన్నారు. బీసీసంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

నేడు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- **జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల**
- **ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు స్వీకరణ**
- **ఆర్ఓ కార్యాల వద్ద వంద మీటర్లు దాటి అనుమతి లేదు**
- **శాసనసభకు నామినేషన్ 21 ఉచితంగా ఇవ్వబడును**

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణ శాసనసభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు నేటి నుండి నామినేషన్లు స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. పినపాక నియోజకవర్గం తహసీల్దార్ కార్యాలయంలో, ఇల్లందు నియోజకవర్గానికి ఇల్లందు తహసీల్దార్ కార్యాలయంలో, భద్రాచలం నియోజకవర్గంకి భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో, కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో, అశ్వారావుపేట నియోజకవర్గం తహసీల్దార్ కార్యాలయంలో స్వీకరణ జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులు పినపాక ఐటిడిఏ పిఓ ప్రదీప్ జైన్, అశ్వారావుపేట పి.రాంబాబు అదనపు కలెక్టర్ భద్రాచలం భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, కొత్తగూడెం టు కొత్తగూడెం ఆర్డీఓ శిరీష ఇల్లందుకు ప్రత్యేక కలెక్టర్ కాశయ్య రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో తగు సలహాలు సూచనలు అందించేందుకు ప్రతి ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్లు తీసుకుంటారని చెప్పారు. ప్రతిరోజు నామినేషన్స్ దాఖలు వేరాలను ఆరో కార్యాలయంలో తెలుగు ఇంగ్లీష్‌లలో నోటీస్ బోర్డ్ లలో పెట్టాలని చెప్పారు. గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ అదే నియోజకవర్గంలోని ఓటరుగా నమోదైన ఒక్కరే ప్రతిపాదించవచ్చునని చెప్పారు. టు బి లోని పార్ట్ వన్ పోటీ చేసేందుకు నామినేషన్ వేసే ఇతరులు అనగా రిజిస్టర్ రాజకీయ పార్టీల వారు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు అదే నియోజకవర్గంలోని పదిమంది ఓటర్లు ప్రతిపాదించవలసిన ఉంటుందని చెప్పారు. ఇతరులు రిజిస్టర్ గుర్తింపు పొందని స్వతంత్ర అభ్యర్థులు పార్ట్ 3 లోని శ్రీ కాలం ఎదురుగా కేటాయించవలసిన గుర్తులను ఈసీఐ పంపించిన శ్రీ సింబల్ నుండి మూడింటిని నివాదనత క్రమంలో రాయవలసి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థి పోటీ చేసే నియోజకవర్గం ఓటర్ అనట్లయితే అతడు ఓటర్గా నమోదైన నియోజకవర్గంలో ఎలక్ట్రోల రిజిస్ట్రేషన్ అధికారి నుండి ఓటర్ జాబితా సర్టిఫైడ్ ప్రతిని తీసుకొచ్చి నామినేషన్ వెంట సమర్పించాలని తెలిపారు. ప్రతిపాదించేవారు నిరక్షరాశులై నామినేషన్ పేపర్లో వేలిముద్ర వేసినట్లయితే తిరిగి రిటర్నింగ్ అధికారి ముందు వేలిముద్ర వేయాల్సి ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం 26 నోట రైజుడ్ ఆపిడవిట్ అన్ని కాలంలో నింపాలని ఏ కాలంలో నింపవలసినవి లేనట్లయితే లేదు వర్తించదు అనేది వ్రాయాలి అంతేకానీ డాష్ వంటివి రాయరాలని ఏ కాలం కూడా కాలిగా వదిలివేరాదని చెప్పారు. నామినేషన్ పత్రంలో అభ్యర్థి తనపై గల క్రిమినల్ కేసులు వివరాలు అన్నారు ఎంపీడీసీఎల్ నుండి విద్యుత్కు సంబంధించి మున్సిపాలిటీ గ్రామపంచాయతీ నుండి నీటిని సంబంధించి ప్రభుత్వం కేటాయించిన వసతిగృహం క్వార్టర్స్‌లో ఉన్నట్లయితే గత పది సంవత్సరముల నుండి ఎలాంటి బకాయిలు లేనట్టు ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. నామినేషన్ వేసే సమయంలోనే రిటర్నింగ్ అధికారి ముందు భారతీయ ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ శపథం తెలుగు ఆంగ్లం చేయవలసి ఉంటుందని ఇట్టి ప్రతిజ్ఞ తనకు నచ్చిన దేవుడు పేరు మీద గాని మనసా సాక్షి మీద చేయవచ్చు అన్నారు. అదేవిధంగా తెలుగులో మీ పేరు బ్యాలెట్ పేపర్లో ఏ విధంగా వదిలించవలెను కూడా పేపర్ మీద వ్రాసి ఇవ్వవలెను నామినేషన్ వేయి సమయంలో మూడు వాహనాలు ఐదుగురు అభ్యర్థులతో కలిపి మాత్రమే అనుమతించ బడుతుందన్నారు.

ఎండిన పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

నవతెలంగాణ-దుమ్ముగూడెం



గత నెల రోజులుగా వానలు కురవక పోవడంతో మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన వరి, పత్తి చేలు పలు చోట్ల ఎండిపోయిన పంట పొలాలను వ్యవశాయశాఖ అధికారులు పంట నష్టం సర్వే నిర్వహించి నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి బండారుగూడెం, రామకృష్ణాపురం, తూరుబాక గ్రామాలలో సాగునీరు అందక ఎండిపోతున్న వరి పొలాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాలిపేరు అధికారుల ముందుచూపు లేని కారణంగా ప్రతి సంవత్సరం తాలిపేరు ఎడమ ప్రదానకాలువ చివరి భూములకు సాగు నీరు అందని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో వచ్చిన వరదలతో ప్రధాన కాలువకు పలు చోట్ల భారీ గండ్లు పడడంతో వాటిని పూడ్చక పోవడం మూలంగా ఈ ఏడాది కూడా చివరి భూములకు సాగునీరు అందక పంట పొలాలు ఎండి పోతున్నాయని ఆరోపించారు. రైతులు ఒక్కో ఎకరానికి 25 వేల నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టారని, పంటలు చేతికి వచ్చే సమయంలో అటు వానలు కురవక ఇటు ప్రాజెక్టు నీరు అందక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యేగా ఐదేళ్లపాటు పని చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య రైతాంగ సమస్యలు కాని, గ్రామాల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న పాపాన పోలేదన్నారు. ఎండి పోయిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పంట పొలాలను పరిశీలించిన వారిలో సిపిఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, ఎర్రం మల్లారెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

'మెచ్చ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి'

నవతెలంగాణ-చంద్రుగొండ



ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర్లు దిశానిర్దేశం చేశారు. గురువారం జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి నివాసంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వర్లు (బాబు) ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, మండల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- **చివరి తేదీ 10, స్క్రూట్నీ 13, ఉపసంహరణ 15**
- **ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాశయ్య**

నవతెలంగాణ-ఇల్లందు



నియోజవర్గంలో నామినేషన్ల ప్రక్రియ నేటి నుండి 10వ తారీఖు వరకు కొనసాగాలనుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాశయ్య గురువారం విలేకరులకు తెలిపారు. నామినేషన్లు ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 3-00 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ల చివరి ఈనెల 10, స్క్రూట్నీ 13న, అభ్యర్థుల ఉపసంహరణలు 15న, పోలింగ్ నవంబర్ 30, కౌంటింగ్ డిసెంబర్ 3 ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు 111అసెంబ్లీ నియోజకవర్గం షెడ్యూల్ తెగలు కార్యాలయం రిటర్నింగ్ అధికారి జె.కాశయ్య నామినేషన్ స్వీకరించుటకు అధికారులను అందర్నీ సమాయత్తం చేశారు. హెల్ప్ డెస్క్ మీడియా సెంటర్ నామినేషన్ టీం నామినేషన్ హెల్ప్ డెస్క్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అనంతరం బీఆర్ఎస్ ,సిపిఐ, కాంగ్రెస్, బీఎస్పీ, టిడిపి రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించారు. నామినేషన్ ఏవిధంగా సమర్పించాల్లో వారికి నియమ నిబంధనలు తెలియజేశారు.

కాంగ్రెస్ ఓటర్ల నమ్మకాన్ని అమ్ముకున్న రేగాకు బుద్ధి చెప్పాలి

- **పినపాక అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు**

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటర్లు, సామాన్య ఓటర్లు నమ్మి ఓటేసి గెలిపిస్తే! ప్రజల నమ్మకాన్ని స్వలాభం కోసం అమ్ముకున్న రేగా కాంతారావుకు జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఆళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్థించారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచాక ఆళ్ళపల్లి మండలంలో వలసల, మర్కోడు గ్రామాల్లో బినామీ పేర్లతో పట్టాలు చేయించుకోవడం తప్పా ప్రజల అభ్యున్నతికి కృషి చేయలేదని విమర్శించారు. పార్టీలో పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కాంగ్రెస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరు హామీలను అన్ని గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించాలని సూచించారు. హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మర్కోడు గ్రామానికి చెందిన పలు కుటుంబాలతో పాటు స్థానిక బీఆర్ఎస్ మండల నాయకులు బుర్ర వెంకన్నను పాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పాయం రామనర్సయ్య, పడిగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్, సదానందం, ముత్తిలింగం, అగ్ని, నులకతాటి శ్రీను, సిరినోముల శ్రీను, భాస్కర్, వసంతరావు, సత్యనారాయణ, జానీ, భరత్, నందిని, సమ్మక్క, పర్వీన్, సుశీల, పాపమ్మ, నర్సమ్మ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘన

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల**

నవతెలంగాణ-పాల్వంచ



కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పార్టీయదేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆరోపించారు. గురువారం ప్రెస్ రూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులోకి ఉన్నప్పటికీ బెల్ట్ షాపులు 24 గంటలు యదవిధిగా నడుస్తున్నాయి.అధికార పార్టీ ప్రచార వాహనాలు జాతీయ రహదారుల మీద ఆపి ప్రచారం చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడే అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా రిటర్నింగ్ అధికారికి, జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నం అన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ అధ్యక్షులు చారి, మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర రావు, చంద్రగిరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు మధు, సమ్మెట అప్పారావు, సాంబయ్య, బాబు దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.70, 800 నగదు పట్టివేత

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎటువంటి ఆధారాలు లేనిరూ.70,800 నగదు పోలీసులు గురువారం సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, వేలేరుపాడు మండలానికి చెందిన జీ.నారాయణ తన కారులో గురువారం ఇల్లందు వేరుతున్నారు. కొత్తూరు సమీపంలోని చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేశారు. కారులో రూ. 70, 800 నగదును గుర్తించారు. నగదుకు ఎటువంటి ఆధారాలు చూపక పోవటంతో స్వాధీనం చేసు కున్నట్లు ఎస్సై పీ.శ్రీకాంత్ తెలిపారు.

మదన్ లాల్ గెలుపు కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-జూలూరుపాడు

జూలూరుపాడు మండలంలోని కారివారిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ గెలుపు కోరుతూ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ కోట్యా, గుగులోత్ సంతోష్, బోడా భాస్కర్, చిన్నార నరసింహారావు, మచినేని శేషగిరి, బోడా బీమరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బూర్గంపాడు



మండల కేంద్రమైన బూర్గంపాడులోని ప్రెస్ క్లబ్‌లో మండల ప్రింట్ మీడియా (ప్రెస్ క్లబ్) నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు తోకల మోహన రావు(నవతెలంగాణ) అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఏకా భిప్రాయం మేరకు ప్రెస్‌ఓక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షునిగా పండగ రాములు (సూర్య), ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా వెంకట రాములు (వార్త)లను ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా మందపాటి వెంకట రెడ్డి(నమస్తేతెలంగాణ), కోశాధికారి గా జక్కిరెడ్డి మల్లారెడ్డి (ఆంధ్రప్రభ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా బర్ల జోష్ (ప్రజాపక్షం)లను ఎన్నుకు న్నారు. అలాగే గౌరవ సలహాదారులుగా బిజ్జం వెంకట్రామిరెడ్డి (సాక్షి), జి.ప్రవీణ్‌కుమార్ (వెలుగు), కొండారెడ్డి (దిశ), ప్రచార కార్యదర్శిగా వివివి.చారి (ప్రజాతంత్ర), సహాయ కార్యదర్శు లుగా పల్లంటి రమేష్ (ప్రజాపోరు), రాము (ఉదయం)లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మారుడి చంద్రశేఖర్‌రెడ్డి, గోడపర్తి రాంబాబు, బండారి మహేష్, పోలిన రామకృష్ణ, తేజావత్ గాంధీ, అన్వేష్ రాజు, దుద్దుకూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
6
శుక్రవారం | నవంబర్ 03-2023 | www.navatelangana.com

భద్రాచలం మొబైల్ కోర్టు జడ్జిని విధుల నుంచి తొలగించాలి

• కలెక్టర్, పీఓలకి ఆదివాసీ నేతల ఫిర్యాదు

నవతెలంగాణ-ములకలపల్లి

భద్రాచలం మొబైల్ కోర్ట్ జడ్జని విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు ఆదివాసీ నాయకులు ఊకె.ముతేశ్వరరావు, బాడిశ బిక్షం దొర, ఆదివాసీలు గురువారం ఫిర్యాదు చేశారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గల మొబైల్ కోర్టులో జరిగే అవినీతిని బయటపెట్టేందుకు ఆదివాసి నాయకులు ఊకె ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివాసులు పెద్ద ఎత్తున వెళ్లి భద్రాచలం ఐటిడిఏ పిఓకి జరిగిన అన్యాయం గురించి వివరించారు. కేస్ ఓఎస్ నెం 365/2022 లో ఇంజక్షన్ ఆర్డర్, పోలీస్ ప్రొటెక్షన్‌లను మా రికార్డు సాక్షాలు ఏది కూడా పరిగణలోకి తీసుకోకుండా ఈ కేసును సెలవు రోజులలో కూడా నడిపి ఏకపక్ష నిర్ణయం తీసుకొని డిక్రి ఆర్డర్ ఇచ్చిన మొబైల్ కోర్టు జడ్జి శివాజీని విదుల నుండి తొలగించాలని, పిటిషనర్ తరుపు న్యాయవాదైనా ఏజన్సీలో ఉంటూ ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న ఎంవీ. ప్రసాద్ రావుని అడ్వకేట్ బార్ అసోసియేషన్ నుండి వారికిచ్చిన లైసెన్సును రద్దు పరుస్తూ చట్టపరమైన చర్య తీసుకోవాలని ఆదివాసులు డిమాండ్ చేశారు. అలాగే కోర్టు సమయాన్ని వధా చేసి తప్పుడు ఆర్డర్లకు పాల్పడుతూ జడ్జి కర్త కర్మ క్రియ ఇతనే వహిస్తూ కోర్టును కూడా తప్పుదోవ పట్టిస్తూ పూర్తిగా ఆదివాసులకు అన్యాయం చేస్తూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కోర్టులో డబ్బులు ఎవరిస్తే వారికి ఇస్తు ఆర్డలు ఇప్పిస్తున్న ఎంవీ. ప్రసాద్‌రావు కొంతమంది లాయర్లు మొబైల్ కోర్టును అక్కడ నుండి ఎత్తివేసి జిల్లా కలెక్టర్ ఆధీనంలో నడిపించాలని ఆదివాసి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు. ములకలపల్లి సంస్థాన్ పాల్వంచ పూర్తి 5th షెడ్యూల్ ఏరియా అయినప్పటికీ మొత్తం కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారనీ దీనిపై విచారణచేసి చర్య తీసుకొని మాకు న్యాయం చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవోకి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ఊకె ముక్తేశ్వర్‌రావు, బాడిశ బిక్షం దొర, ఆదివాసీ నాయకులు అధిక సంఖ్యలో ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

అడ్వాన్స్‌లు ఉన్న అద్దె కోసం తాళాలు వేసిన్రు

• చంద్రుగొండ ఆర్టీసీ కాంప్లెక్స్ వ్యాపారుల ఆవేదన

నవతెలంగాణ-చంద్రుగొండ



ఆరు నెలలకు సరిపడు అద్దె డబ్బులు అడ్వాన్స్ రూపంలో ఆర్టీసీ వద్ద ఉన్నా కిరాయి కోసం ఆర్టీసీ అధికారులు షాపులకు గురువారం తాళం వేశారని చంద్రుగొండలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లోని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం ఉన్న లేకున్నా అప్పులు చేసి అద్దె కట్టేవాళ్లమని, మరో రెండు నెలల్లో షాపులు ఖాళీ చేయాలనీ తెలియడంతో అద్దె కట్టలేదని, అడ్వాన్స్‌లో చూసుకోమంటే.. కుదరదంటున్నారని వాపోయారు. ఈ విషయం పై ఆర్టీసీ అధికారిని వివరణ కోరగా 3నెలల పాటు షాపులకు కిరాయి చెల్లించటం లేదని, నోటీసులు ఇచ్చిన స్పందన లేకపోవడంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో తాళం వేశామన్నారు. అడ్వాన్స్ విషయం తమకు తెలియదని, ఉన్నత అధికారులతో షాపుల వారు మాట్లాడుకోవాలన్నారు.

మధుసూదన్‌రావుకు అరుదైన పురస్కారం

• ఉస్మానియా వైస్ చాన్సలర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్

నవతెలంగాణ-దుమ్ముగూడెం



మండలంలోని నర్సాపురం సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నాంపల్లి మధుసూధనరావుకు అరుదైన పురస్కారం లభించింది. డాక్టర్ రేఖాశర్మ పర్యవేక్షణలో 'అంతిమ్ దో దశక్ కీ హిందీ కహానియే మీ సమాజ్ వాదీ యధార్ద్ వాద్' అనే అంశం పై పరిశోధనాత్మక కధనాన్ని సమర్పించారు. దీనికిగాను హైదరబాద్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జరుగుతున్న 83 వ స్నాతకోత్సవం సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్, శంతన్ నారాయణ్(అమెరికా) చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టాని వారి చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ తమిళసై డాక్టరేట్ అందుకున్న వారిని ప్రత్యేకించి అభినందించారు. డాక్టరేట్ అందుకున్న మధుసూధనరావుని మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, పాఠశాల ప్రదానోపాద్యాయుడు బోళ్ల వెంకటేశ్వర్లు, పాఠశాల నిర్మాణదాత సూదిరెడ్డి రమణారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ మద్దుకూరి విద్యాసాగర్, విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఈ గడ్డ మీద పుట్టిన... మీ బిడ్డను ఆశీర్వదించండి

• బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బయటి నుంచి ఎంతో మంది వచ్చి మాయమాటలు చెబుతుంటారు కానీ వారి మాటలకు మోసపోవద్దని "ఈ గడ్డ మీద పుట్టిన మీ బిడ్డ కామే ష్‌ని ఆశీర్వదించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ఓటర్లను కోరారు. గురువారం మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 13వ,14వ, 15వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడారు. 20 ఏళ్లుగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన కిన్నెరసాని మంచినీటి సమస్యరైల్వే అండర్ బ్రిడ్జి సమస్య,10 సంవత్సరాల క్రితం ప్రారంభమైన జాతీయ రహదారి పనులు నేటికి పూర్తి కాలేదని,15 సంవత్సరాలుగా బైపాస్ రోడ్డు శంకుస్థాపనను నోచుకోలేదన్నారు. ఎవరు గెలిచిన యువతకు ఉపాధి కోసం ఒక్క కొత్త పరిశ్రమ తీసురాలేకపోయారని విమర్శించారు. నియోజకవర్గంలో కుల,మతాలకు అతీతంగా ప్రజలందరిని ఓటు అడిగే హక్కు తనకు మాత్రమే ఉందన్నారు.కొత్త వారికి అవకాశం ఇచ్చి కొత్తగూడెం అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, లీలా, కోమలి తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-చుంద్రుగొండ

చుంద్రుగొండ మండల కేంద్రంలో శుక్రవారం లక్షగార్డెన్స్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి పార్లమెంట్ సభ్యులు ఎంపీ నామా నాగేశ్వరరావు ముఖ్య కార్యకర్తల సమావేశానికి మధ్యాహ్నం రెండు గంటలకు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపింది.

4న జిల్లా పాఠశాలల క్రీడా ఎంపికలు

నవతెలంగాణ-కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ -14, అండర్ 17 బాలబాలికల విలువిద్య (ఆర్చరీ) ఎంపికలు నవంబర్ 4వ తేదీన, కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించనున్నరని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వరాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే ఆసక్తి గల అండర్-14,అండర్-17 విలువిద్య (ఆర్చరీ) క్రీడాకారులు 4వ తారీఖు ఉదయం 9 గంటలకు తమ సొంత కిట్టుతో ఎంపికలకు కిన్నెరసానిలో హజరు కావాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే అండర్-17 క్రీడాకారులు ఈ విద్యా సంవత్సరం 6వ తరగతి నుండి ఇంటర్ ఫస్టియర్ చదువుతూ 1జనవరి 2007 తర్వాత జన్మించిన వారై ఉండవలెను. 9,10వ తరగతిలో చదువుతున్న వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారా స్టడీ సర్టిఫికెట్. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి ఇంటర్ నెట్ మెమో డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపాల్ చేత సంతకం చేయించుకుని. కళాశాల బోనఫైడు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. అండర్-14 క్రీడాకారులు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతూ 1జనవరి 2010 తరువాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. ధృవీకరణ పత్రములు తీసుకొని రాని వారిని ఎట్టి పరిస్థితులలోనూ ఎంపికలకు అనుమతించబడరని ఉమ్మడి ఖమ్మం జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శలు కె.నర్సింహామూర్తి, స్టెల్లా ప్రేమ్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు. అందరు కూడా ఈ నియమ నిబంధను పాటిస్తూ క్రీడాకారులు హాజరు అయ్యేలా చూడాలని, మిగతా వివరాలకు మారప్ప (9398284976) ను సంప్రదించాలని కోరారు.

ములకలపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-ములకలపల్లి

ములకలపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాల్లో పంటచేలు పరిశీలించి మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షాలు లేక పంటలు ఎండిపోయి. రైతులు తీవ్రంగా నష్టపోయారని అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని ఏండిపోయిన పంటచేలకు ఎకరానికి ముప్పై వేల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, రవికుమార్, హేమాని రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ చదివే వారి కోసం స్పెషల్ ట్రైనింగ్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం డివిజన్లో డిగ్రీ చదివే యువతీ, యువకుల కోసం ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన కూనవరం రోడ్డులోని వీరభద్ర ఫంక్షన్ హాలులో ఒక రోజు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ఫౌండేషన్ డైరక్టర్ ఇంటూరి భాస్కర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ ఆదిగురు, డా. ఆదినారాయణరెడ్డి తదితరులు యువతీ, యువకులకుకీ పాయింట్లపై అవగాహన కల్పించనున్నారు. గోల్ సెట్టింగ్, పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, మెమోరీ టెక్నిక్స్, మొబైల్ అడిక్షన్, హాబిట్ ఫార్మేషన్, స్ట్రెస్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు క్లాస్‌లు చెబుతారని, వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పిస్తున్నట్లుపేర్కొన్నారు. ఈనెల 6వ తేదీన నిర్వహించే ఈ స్పెషల్ క్లాసులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-భద్రాచలం



పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఐటీడీఏ ప్రాంగణంలో గురువారం పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో పీఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు ఎప్పటికప్పుడు సిబ్బంది తొలగించుకోవాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా నీడను, పండ్లను, పూలు పూసే మొక్కలు నాటి వాటిని సంరక్షించు కోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, డీటీఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, హార్టికల్చర్ చిట్టిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వినోబానగర్‌లో మదన్ లాల్ ప్రచారం

నవతెలంగాణ-జూలూరుపాడు

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్ లాల్ శుక్రవారం ఉదయం 7.00 గంటలకు వినోబానగర్ నుండి ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం లో పాల్గొంటారని బీఆర్ఎస్ పార్టీ జూలూరుపాడు మండల మాజీ అధ్యక్షులు చావా వెంకటరామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి, ఎంపీపీ లావుడ్యా సోని తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-పినపాక

పినపాక మండలం బోటిగూడెం గ్రామ పంచాయతిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో చంద్రశేఖర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారులు కల్పిస్తున్న సౌకర్యాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఎంత మంది కూలీలకు పని కల్పిస్తున్నారు? ఇప్పటి వరకు ఎన్ని రోజులు పని పూర్తి చేశారు? కూలీలకు ఎన్ని డబ్బులు వచ్చాయి తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈసీ వీరభద్రస్వామి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

హోమియోపతి వైద్యాన్ని సద్వినియోగించుకోండి : డాక్టర్ షర్లి

నవతెలంగాణ-పినపాక

హోమియోపతి వైద్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హోమియోపతి వైద్యురాలు డాక్టర్ షర్మి తెలియజేశారు. గురువారం పినపాక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి సేవలు అందుతున్నాయని, అనేక వ్యాధులకు హోమియోపతిలో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. దగ్గు, జలుబు వంటివేగాక కీళ్ల నొప్పులు, ఆస్తమా, షుగర్, మోకాళ్ళ నొప్పులు, స్త్రీల సంబంధించిన వ్యాధులు మొదలగు వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హోమియోపతి చికిత్స అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి ఆవశ్యకత

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా కొండాపురం భూగర్భ గనిలో గురువారం ఉదయం మణుగూరు ఏరియా రక్షణ విభాగం ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక కళాకారుడు ఎస్‌డి నాసర్ పాషా బృందం రచన దర్శకత్వం లో కార్మిక కళాకారులు ప్రదర్శించిన రక్షణ, మూఢనమ్మకాలు నేపథ్యంలో సందేశాత్మక హాస్య భరిత "కొత్త మలుపు" నాటిక సబికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఏరియా జీఎం దుర్గం రామచందర్, డి.లలిత కుమార్ నేతృత్వంలోని రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఏరియా అధికారులు కొండాపురం ఉద్యోగులు ఎస్ఎంఎస్ కాంట్రాక్ట్ కార్మికులు సిబ్బంది ఈ నాటికను వీక్షించారు. ఎస్ఎంఎస్ ఉత్తరాది కార్మికులకు కూడా రక్షణ నియమాలు హిందీలోనే చెప్పడం కొసరుమెరుపు. నాటిక ప్రదర్శనకు ముందు ఎన్‌సి హెచ్ పవన్ కుమార్ బృందం పాడిన సింగరేణి వైభవం, రక్షణ సందేశాత్మక పాటలు అందర్నీ ఎంతగానో అలరించాయి. అతిథులు ఆహ్వానితుల చేతుల మీదుగా కళాకారులకు బహుమతులు అందజేశారు. నాటిక ప్రత్యేకతను ప్రశంసిస్తూ వారి అనుభూతిని ప్రకటించారు. ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జెవి రమణ నేతృత్వంలో కార్మిక కళాకారులు ఎస్‌డి నాసర్ పాషా, జంగం రాజ్ కుమార్, మహి వికెందర్, కొత్త సత్యనారాయణ, జె.రాము, కార్తీక్, ఏ.మంగీలాల్, గోపిశెట్టి పద్మావతి, కనక లక్ష్మి, తమ అభినయంతో చక్కగా నటించగా గాయకులుగా ఎన్‌సి హెచ్ పవన్ కుమార్, కోడి రెక్కల శ్రీనివాస్, కీబోర్డ్ డేవిడ్ రాజ్, రిథం ప్యాడ్ ప్రవీణ్ ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు బత్తుల శ్రీనివాస్, ఎం రామకృష్ణ, బి కృష్ణ ప్రసాద్, కే అమర్నాథరెడ్డి, అబ్దుల్ నబీ, ఏరియా ఎస్ టు జీఎం వీసం కృష్ణయ్య, కొండాపురం భూగర్భ గని ప్రాజెక్ట్ అధికారి వీరభద్రం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జే వి రమణ,ఏరియా ఇంజనీర్ ఎం నర్సిరెడ్డి,గనీ మేనేజర్ వెంకటేశ్వర్లు సేఫ్టీ ఆఫీసర్ మధుబాబు, నబీ, సంక్షేమ అధికారి నరేష్, రక్షణ తనిఖీ బృందం సభ్యులు వై శ్రీనివాస్ పాల్గొన్నారు.



నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అశ్వాపురం

నేడు మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ సభ్యులు సర్పంచుల తో పాటు అధికారులు గడచిన మూడు నెలల కాలం పాటు ప్రగతి నివేదికలను తీసుకొని సకాలంలో సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

వైద్య ఖర్చులకు గౌతమి స్ఫూర్తి ఆర్థిక సాయం

నవతెలంగాణ-అశ్వాపురం

మండల పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన ఎస్. ప్రసన్న రావు అనే వ్యక్తి వైద్య ఖర్చులకు గురువారం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీకి చెందిన గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ నిర్వాహకులు రూ. 15 వేల ఆర్థిక సాయాన్ని ఆయన ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యనిర్వాహకుడు కే సోమయ్య మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అతనికి గుండె ఆపరేషన్ కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దష్టికి వచ్చిందని, దీంతో ఆయనకు ఆర్థిక సాయం అందించాలని తమ సంస్థ నిర్ణయించడంతో ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. నిరుపేదలకు విద్య వైద్యంతో పాటు ఇతరత్రా సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే తమ సంస్థ వారికి అవసరమైన మేరకు చేయూతనిస్తుందఅన్నారు. సేవా కార్యక్రమాలలో గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ మండలంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. నారాయణరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బరిలో తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర సాధనకై 1969 నుండి 2014 వరకు పోరాడి జైళ్ళకు వెళ్లి వచ్చిన తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం నుండి ఈసారి జరిగే సాధారణ ఎన్నికల్లో కొత్తగూడెం బరిలో ఉంటారని తెలంగాణ రాష్ట్ర 1969 ఉద్యమ నేత శ్రావణ బోయిన నరసయ్య తెలిపారు. తెలంగాణ కోసం పోరాటం, ఉద్యమాలు చేసి, ప్రాణాలు అర్పించి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాల కాలంలో కార్మిక, రాజకీయ, ఉద్యమ నాయకుడిగా పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఈసారి జరిగే సాధారణ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీలో ఉంటామని నర్సయ్య స్పష్టం చేశారు.

ఆవుల కనకయ్యకు పరామర్శలు

నవతెలంగాణ-మణుగూరు

మున్నూరు కాపు సంఘ వ్యవస్థాపకులు, పెద్దలు ఆవుల కనకయ్య గుండె శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మున్నూరు కాపు సంఘం పెద్దలు బుధవారం పరామర్శించారు. వారి ఆరోగ్య యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, బేతంచెర్ల వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ మామిడిపల్లి సీతారాములు, ఎస్వీ నాయుడు, మీసాల దుర్గారావు, పసునూరి ఉప్పలయ్య, మర్రి సారంగపాణి, వనం సత్యనారాయణ, దాచేపల్లి శ్రీనివాస్, పులిశెట్టి బాబు, ఆదిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి వంటిది'

నవతెలంగాణ-చంద్రుగొండ

జాతీయ పార్టీ కాంగ్రెస్ కన్నతల్లి వంటిదని, ఎవరెప్పుడొచ్చిన అక్కున చేర్చుకుంటుందని అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ అన్నారు. గురువారం స్థానికంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సారెపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, భోజనాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అన్వర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి, మాజీ ఎంపీటీసీ సిహెచ్.లక్ష్మణరావు, స్వర్గం నాగభూషణం, కోటి, నిమ్మగడ్డ శ్రీను బానోతు రాముడు, బొర్ర సురేష్, వాసిం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనిషికి సత్ప్రవర్తనను నేర్పించే ఆయుధమే భగవద్గీత

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

మనిషికి సత్ప్రవర్తనను నేర్పించే ఆయుధమే భగవద్గీత అని శ్రీ నరసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి అన్నారు. భద్రాచలం శ్రీ నరసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో పిల్లలకు ఆది నుండే ధర్మ మార్గంలో నడిచేలా విద్యతోపాటుగా ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతో భద్రాచలం, బూర్గంపాడు మండలాలలో గల వివిధ పాఠశాలల్లో భగవద్గీత పుస్తకాలను అందించి ప్రతిరోజు ఒక గంట పాటు ఆ గీతను బోధించే విధంగా ఏర్పాటు చేస్తుంది శ్రీ నసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్యాలు, పచ్చి పులుసు సుబ్బారావు, లలిత కుమారి, విశ్వహిందూ పరిషత్ సురేష్ కుమార్, శివాలయం రాఘవేంద్ర ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గీత దాటొద్దు... అద్దు మీరొద్దు

- నేటి నుండి నామినేషన్ల పర్వం
- రిటర్నింగ్ అధికారి ప్రతిక్ జైన్

నవతెలంగాణ-మణుగూరు



రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు గీత దాటొద్దని, హద్దులు మీరి ప్రవర్తించొద్దని పినపాక నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ శుక్రవారం నుండి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నవంబర్ 10వ తేదీ మూడు గంటలకు నామినేషన్ల ప్రక్రియ ముగిస్తుందన్నారు. సువిధ యాప్ ద్వారా 48గంటల ముందు పర్మిషన్లు తీసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. అభ్యర్థి గాని పార్టీ కానీ కుల, మత, భాష విద్వేషాలను రెచ్చగొట్టేలా వివరించడం కానీ ప్రసంగించడం గాని చేయొద్దన్నారు. సీపీఐ(ఎం), సిపిఐ, కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ జనసేన తదితర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాఘవేంద్రరావు మణుగూరు తాసిల్దార్ రాఘవరెడ్డి రెడ్డి నాగరాజు రామ్ నాయక్తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ల అభిప్రాయంపై పార్టీతో అంతర్గతంగా చర్చించి పరిష్కరించుకుంటాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్ల అభిప్రాయంపై చర్చించి సామరస్యంగా పరిష్కరించుకుంటామని పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు గురువారం అయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో భద్రాద్రి జిల్లాలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఐక్యంగా నిబద్ధతతో పనిచేస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కూనంనేని సాంబశివరావును వచ్చే ఎన్నికల్లో గెలిపించు కోవాలని ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయించుకొని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో నిమగ్న మయ్యాయన్నారు. జిల్లా కార్యవర్గ నిర్ణయంపై కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు మీడియా ద్వారా తమ అభిప్రాయాన్ని బహిర్గతం చేశారని, ఈ అంశాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, అది పార్టీ ఆంతర్గత విషయమని తెలిపారు. అయినప్పటికీ ఐక్యంగా కూనంనేని గెలుపు కోసం అందరం కలిసి పనిచేస్తామని సాబీర్ పాషా తెలిపారు.

తేనె టీగల పెంపకం లాభదాయకం

నవతెలంగాణ-కొత్తగూడెం



ఏజన్సీ ప్రాంతం, అటవీ పరిసర ప్రాంతల్లో ప్రజలకి అందుబాటులో ఉండాగం వల్ల తేనేటీగల పెంపకం చేపట్టడం అనువుగా ఉంటుందని, దీని వలన రైతులకు ఆదాయం పెరుగుతుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.నారాయణమ్మ, ఉద్యానవన శాస్త్ర వేత్త బి.శివలు తెలిపారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనేటీగల పెంపకంపై 3రోజుల పాటు శిక్షణ కార్యక్రవమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మట్లాడారు. తేనె టీగల పెంపకం కుటీర పరిశ్రమగా చేపట్టడం ద్వారా అదనపు ఆదాయాన్ని పెంపోందించుకోవచ్చుని తెలిపారు. తేనేటీగల పెంపకం వివిధ పంటల్లో పరపరాగ సంపరరం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి తెలిపారు.ఏజన్సీ ప్రాంతం, అటవీ పరిసర ప్రాంతల్లో ప్రజలకి అందుబాటులో ఉండటం వలన తేనేటీగల పెంపకం చేపట్టడం అనువుగా ఉంటుంది. తనేటీగల పెంపకం ద్వారా తేనెతో పాటు, రాజీహారం, విషం, మైనము, పుపోడి రేణువులు వంటి ఉత్పత్తులను పొందవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాల్లోని వివిధ ప్రాంతల నుంచి 40 మంది రిజిస్టర్ చేసుకున్న యువత, మహిళలు, రైతులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి క్రీడలకు గౌరవరం ఆశ్రమ విద్యార్థులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలో గౌరవరం గిరిజన బాలికల వసతి గృహంకు చెందిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పిడి కుంజా వెంకటేశ్వరరావు, పిఈటి కుంజా వెంకటేష్ గురువారం తెలిపారు. ఈ నెల 1 వ తేదీ నుండి ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ అండర్ 17 విభాగంలో వసతి గృహంకు చెందిన విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరచినట్లు వారు తెలిపారు. పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని కుంజా సమ్మక్క 1500 వందల మీటర్లు, 3000 వేల మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలవగా, 9 వ తరగతికి చెందిన మడకం జేష్ఠవి 800 వందల మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో విజేతగా నిలవగా బుద్దుల అనూష్ ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచింది. జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థినులు త్వరలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో ఆడనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినులు పాఠశాల ఉపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, ఐ .అనసూర్యతో పాటు పాఠశాలకు చెందిన విద్యార్థినులు అభినందించారు.

దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు పండ్లు పంపిణీ



మణుగూరు: దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో వలస ఆదివాసీల మహిళలకు దుస్తులు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. గురువారం బుగ్గ గ్రామపంచాయతీ పరిధిలోని బుడుగుల వలస ఆదివాసీ గ్రామంలో సుమారు 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీలక్ష్మి నరసమ్మ, స్వరూప శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



రాంరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో పొంగులేటి భేటీ

నవతెలంగాణ-కామేపల్లి

తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మెన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాతలింగాల గ్రామంలో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా రూపొందించిన ప్రణాళిక తదితర అంశాలపై రాష్ట్ర యువజన నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డితో పాటుగా జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాంరెడ్డి గోపాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఎలాంటి పార్టీలోనైనా చిన్న చిన్న మనస్పర్థలు వస్తూ పోతూ ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి గతంలో కంటే కామేపల్లి మండలంలో ఎక్కువ మెజారిటీ సాధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపించుకో వాలన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలలా అభిమానుల్ని సంపాదించుకున్న ఘనత రాంరెడ్డి కుటుంబానికి ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా రాంరెడ్డి వెంకటరెడ్డి కుటుంబం ఎలాగైతే కాపాడుకున్నారో ఇకముందు అదే విధంగా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధాకిషోర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్ములపాటి సత్యనారాయణ, అప్పన పిచ్చయ్య, కోలా వెంకటేశ్వర్లు, బానోత్ ధీను, డీసీసీబీ డైరెక్టర్ మేకల మాల్లిబాబు యాదవ్, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చల్లమల్లయ్య మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన

ఘనత కేసీఆర్‌దే

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -కూసుమంచి

రాష్ట్రంలో 500 జనాభా కలిగిన ప్రతి తండా గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భగత్వీడు, సోమ్లా తండా, సీత్లీతండా, మందడి నర్సయ్య గూడెం, బికారి తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 500 జనాభా కలిగిన ప్రతి తండాను గ్రామపంచాయతీగా చేసి తండాలో వారి గ్రామ పాలన వారినే నాయకులుగా చేసి వారికి రాజ్యాధికారాన్ని అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని, అలాగే ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, ఇంటింటికి నల్లా, వ్యవసాయానికి 24 గంటల నిరంతరం విద్యుత్తు, అన్ని రంగాలలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా చేసినది ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, గ్రామాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ చేస్తున్న మహిళకు రిమాండ్

నవతెలంగాణ-కారేపల్లి

గుడుంబా తయారి చేసి అమ్మకాలు సాగిస్తున్న మహిళకు 228 రోజుల కస్టడీకి తరలించారు. సింగరేణి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏన్కూర్ మండల కేంద్రానికి చెందిన కొండ్రు కుమారి కొంత కాలంగా గుడుంబా అమ్మకాలు సాగిస్తుంది. ఈ విషయమై 2023 జూలై 16న తహసీల్దార్ ముందు బైండోవర్ చేయటం జరిగింది. అయినా పద్ధతి మార్చుకోకుండా గుండుంబా అమ్మకాలు సాగిస్తుండటంతో కొండ్రు కుమారిని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు 228 రోజుల కస్టడికి ఖమ్మం జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

విలేకరుల సమావేశంలో

మంత్రి పువ్వాడ అజయ్



నవతెలంగాణ- ఖమ్మం

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఏర్పాటు చేసిన మూడు సభలు ఖమ్మం జిల్లాలో విజయవంతమైనట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీన ఎస్అర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో సీఎం కేసీఆర్ సభ జరుగుతుందని, అదే రోజు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో రెండు సభలు ఉన్నాయని, ఒకటి ఖమ్మం, రెండవది కొత్తగూడెంలో జరుగుతాయని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని, నా విజయంతో పాటు, ఖమ్మం జిల్లాలో ఉన్న 10 మంది అభ్యర్థులు విజయాలను కాంక్షిస్తూ సభా ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల పెట్టాలని 75 సంవత్సరాలలో ఏ పార్టీకి ఆలోచన రాకపోవడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. మరొకసారి నాకు అవకాశం ఇస్తే రెండు, మూడు ఇంతలు అభివృద్ధి చేసి చూపిస్తాను అని చెప్పారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ సత్తుపల్లి సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ తర్వాత అంతలా అభివృద్ధి జరిగిన ప్రాంతం ఖమ్మం నగరం మాత్రమేనని అన్నారు. సీఎం కెసిఆర్ ఖమ్మం జిల్లాకు ఏ అన్యాయం చేయలేదన్నారు. కేవలం ఒక్క సీట్ ఇచ్చినా అభివృద్ధిలో మాత్రం ఖమ్మంను ముందుంచారని తెలిపారు. సత్తుపల్లిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యిందని, సీఎం కెసిఆర్ సహకారంతో సత్తుపల్లిలో ఒక్క మట్టి రోడ్ లేదు అంటే అతిశయోక్తి కాదని, గ్రామాల్లో 80 శాతం సిమెంట్ రోడ్లు నిర్మించాం అని చెప్పారు. శాసనమండలి సభ్యులు, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు అన్ని విజయవంతం అయ్యాయిని చెప్పారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఇప్పటికే జరిగిన పాలేరు, సత్తుపల్లి, ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభలు విజయవంతం అయ్యాయిని చెప్పారు. 5వ తేదీన ఖమ్మంలో ప్రజా ఆశీర్వాద సభ జరగనుందని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం నుండి సుమారు లక్ష మంది వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కొండబాల కోటేశ్వరరావు, కురాకుల నాగభూషణం, ఆర్‌జేసి కృష్ణ, ఉప్పల వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

జంట నగరాలకు దీటుగా ఖమ్మం అభివృద్ధి

ఖమ్మం కార్పొరేషన్ : ఖమ్మం నగరాన్ని జంట నగరాల దీటుగా అభివృద్ధి చేశానని, అభివృద్ధి కొనసాగింపుకై తనను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. ఖమ్మం నగరంలోని స్థానిక 45వ డివిజన్‌లో గురువారం ఖమ్మం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో అరాచక శక్తులను అణగదొక్కి అభివృద్ధి పదం వైపు నడిపించాలని, నగరంలో నేటి వరకు ఎలాంటి వసూళ్లు, చందాలకు పాల్పడకుండా బెదిరింపులు లేకుండా ఖమ్మం శాంతి భద్రతలకు నిలయంగా మార్చామని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి నేను నాలుగు సంవత్సరాల కాలంలో చేసి చూపించానని, నగర్ ప్రజలు భయపడాల్సిన పని లేకుండా చేశామన్నారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మెన్ కురాకుల నాగభూషణం, స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పారుపల్లి రమేష్, హరిగోపాల్, రమణ, కృష్ణరెడ్డి, చరణ్, నవీన్, నంద, మౌలాలి, సాహు, నర్సింహారావు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్అండ్ బిజీఎన్ఆర్ గ్రౌండ్‌ను పరిశీలించిన పువ్వాడ

ఖమ్మం : ఈ నెల 5వ తేదీన ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజీఎన్ఆర్ కళాశాల గ్రౌండ్స్‌లో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యులు ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు పరిశీలించారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్, స్టేజ్, విఐపి గ్యాలరీ, వివిధ గ్యాలరీలు తదితర అంశాలపై చర్చించారు.

మామిళ్ళ రంగాకు నివాళి



నవతెలంగాణ-వైరాటౌన్

సీపీఐ(ఎం) సానుభూతిపరులు మామిళ్ళ రంగా (హెూటల్ రంగా) అక్టోబర్ 21వ తేదీన ఆనారోగ్యంతో మరణించారు. మతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పాత సీపీఐ(ఎం)కార్యాలయంలోని ఒక గదిలో మామిళ్ళ రంగా చిన్న టి స్టాల్ పెట్టుకుని జీవనం సాగిస్తూ హోటల్ రంగాగా పేరు తెచ్చుకున్నారు. రంగా భార్య సుగుణమ్మ సీపీఐ(ఎం)కి వీర అభిమాని. రంగా కుటుంబ సభ్యులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గురువారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వెంకటేశ్వరరావు భవనం నందు అమరజీవి మామిళ్ళ రంగా దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భుక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ మామిళ్ళ రంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు సిపిఐ(ఎం) వైరా, కొణిజర్ల మండలం కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు బొంతు సమత, భుక్యా విజయ బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, అన్నారపు వెంకటేశ్వరరావు, తోట కృష్ణవేణి, తాల్లూరి నాగేశ్వరరావు, ఓర్పు సీతారాములు, బొట్ల సైదులు, రంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు నివాళులర్పించారు.

బత్తుల హైమవతిని పరామర్శించిన సండ్ర

నవతెలంగాణ-సత్తుపల్లి



అస్వస్థతకు గురై ఖమ్మంలోని సీ-స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు బత్తుల హైమవతిని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం సాయంత్రం ఆసుపత్రి కెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాన్ని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకోవాలని వైద్యులను సండ్ర కోరారు.

హైమవతి త్వరగా కోలుకోవాలి : బత్తుల హైమవతి త్వరగా కోలుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆకాంక్షించారు. శుక్రవారం సీ-స్టార్ ఆసుపత్రికి వెళ్లిన భారతి చికిత్స పొందుతున్న హైమవతిని పరిశీలించారు. ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను, ఆసుపత్రి వైద్యులను భారతి అడిగి తెలుసుకున్నారు.



బీఆర్ఎస్ కార్పొరేటర్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 9వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ జాన్ బి నాగుల్ మీరా గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ సమక్షంలో తుమ్మల క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.



సీపీఐ నాయకులను కలిసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల పరిధిలోని ఏదులాపురంలో సీపీఐ నాయకులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. పొత్తుల ప్రకారం తమ నిర్ణయం ఉంటుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్ పేర్కొన్నారు. అనంతరం స్థానిక సమస్యలు, రాజకీయాల గురించి ఇరువురు చర్చించారు. వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతానికి చెందిన సైదులు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పొంగులేటి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మానుకొండ రాధాకిషోర్, సీపీఐ నాయకులు దండి రంగారావు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు మండలం, పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, తల్లాడ మండలం, మల్సూర్ తండా గ్రామానికి చెందిన 4వ వార్డు మెంబర్ బానోత్ రెడ్డి నాయక్ ఆ పార్టీకి రాజీనామా చేసి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్ద బోయిన దుర్గ మోహన్ సాయి, పెద్ద బోయిన వెంకి ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ చేరాయి. ఈ కార్యక్రమంలో నాయకులు యసా వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్ కుమార్, రంగు లక్ష్మణరావు, బుర్రి వీరయ్య, రాచబంటి శ్రీనివాసరావు, కృష్ణం శెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు వితరణ

నవతెలంగాణ-ములకలపల్లి

మండల పరిధిలోని పొగళ్లపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై, టీఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ తాండ్ర వెంకటేశ్వరరావు గురువారం పాల్వంచ జూనియర్ కళాశాలకు రూ.6లక్షల విలువైన 10 కంప్యూటర్లను కళాశాల యాజమాన్యానికి వితరణ చేశారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం వీటిని వితరణ చేశామని, విద్యార్థులు అధునాతన టెక్నాలజీని ఉపయోగించి చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ ట్రస్టు కోఆర్డినేటర్ నవీన్, సీపీఐ రాష్ట్ర నాయకులు నరాటి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెర్టిలైజర్ దుకాణాల తనిఖీ

నవతెలంగాణ-పినపాక

పినపాక మండలం ఈ.బయ్యారంలో గల సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాలల్లో ఏడీఏ తాతారావు, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించిన పెస్టిసైడ్స్ అదేవిధంగా విత్తనాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఏడిఏ తాతారావు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు మందులు ఇచ్చి మోసం చేయకూడదని తెలిపారు. నకిలీ విత్తనాలు ఉన్నా పెస్టిసైడ్స్ నకిలీ మందులు ఉన్నా రైతులకు విక్రయించినా పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

అనాథలుగా మిగిలిన నాగేశ్వరరావు పిల్లలు సురేందర్, రమ్య

- మూడేళ్ల వయసులోనే
- నాగేశ్వరరావుకి ఆరోగ్య సమస్యలు
- తమ్మినేని కోసం పెండ్లి వాయిదా

నవతెలంగాణ-బోనకల్

మూడేళ్ల వయసు నుంచే నాగేశ్వరరావు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నాడు. అన్ని ఆరోగ్య సమస్యలను అధిగమించి 38 ఏళ్ల వయసులో కాంగ్రెస్ గూండాల చేతిలో బలయ్యాడు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన కృష్ణ, కళావతి మొదటి కుమారుడు నాగేశ్వరరావు. నాగేశ్వరరావుకి మూడేళ్ల వయసులోనే గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తల్లిదండ్రులు నాగేశ్వరరావుని వైద్యుల వద్దకు తీసుకెళ్లగా గుండెకు చిన్నపాటి రంధ్రం పడిందని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కకావికులయ్యారు. ఏది ఏమైనా తన కుమారుడిని బతికించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నారు. తమకు గల రెండు ఎకరాల వ్యవసాయ భూమిని, తన ఇంటి పక్కనే గల ఖాళీ స్థలాన్ని సైతం నాగేశ్వరరావుని బతికించుకునేందుకు అమ్ముకున్నారు. 35 ఏళ్ల కిందట ఖమ్మం వెళ్లాలంటే బోనకల్ నుంచి నేరుగా ఖమ్మం వెళ్లే రహదారి లేదు. గోవిందాపురం ఎల్ నుంచి బోనకల్ ఎనిమిది కిలోమీటర్ల దూరం నడిచి బోనకల్ వచ్చేవారు. బోనకల్ వచ్చి వైరా మీదుగా ఖమ్మం వెళ్లేవారు. ఎట్టకేలకు ఆరోగ్య సమస్యలను నాగేశ్వరరావు అధిగమించాడు. 20 ఏళ్ల క్రితం మండల పరిధిలోనే రాపల్లి గ్రామానికి చెందిన ఉషారాణితో పెండ్లి సంబంధం నిశ్చయమైంది. ఇరు కుటుంబాలు సిపిఎం కి చెందిన కుటుంబాలే కావటం విశేషం. ఇరు కుటుంబాలు లగ్నాలు పెట్టుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆనాడు నాగేశ్వరరావు తన పెండ్లికి సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఉన్న తమ్మినేని వీరభద్రం రావాలని, అప్పుడే తాను పెళ్లి చేసుకుంటానని పట్టుపట్టాడు. దీంతో ఇరు కుటుంబాల వారు పెండ్లిని వాయిదా వేశారు. ఈ విషయాన్ని గోవిందాపురం గ్రామ నివాసి ప్రస్తుత సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తమ్మినేని దృష్టికి తీసుకెళ్లారు. ఆశ్చర్యానికి గురై తమ్మినేని ఇచ్చిన సమయం ప్రకారం నాగేశ్వరరావు పెండ్లి తేదీని ఖరారు



చేశారు. ఆ విధంగా నాగేశ్వరరావు తమ్మినేని కోసం పెళ్లి వాయిదా వేసుకుని, ఆయన వచ్చిన తర్వాతనే వివాహం చేసుకున్నాడు. కానీ అనూహ్య పరిణామాల క్రమంలో కాంగ్రెస్ గూండాల దాడిలో బలయ్యాడు. కాకతాలయముగా నాగేశ్వరరావు అంత్యక్రియలకు కూడా తమ్మినేని పాల్గొన్నారు. నాగేశ్వరరావు దంపతులు తమలాగా తమ పిల్లలు కూలి పనులు చేసుకుంటూ కష్టాలు అనుభవించకుండా మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో కుమారుడు, కుమార్తెలను చదివిస్తున్నారు. ఇటీవల ఇల్లు కూడా నిర్మించుకున్నాడు. నాగేశ్వరరావు మృతితో అతని భార్య, పిల్లలు అనాథలుగా మిగిలారు.



'పాలేరులో కందాళ గెలుపు కై కృషి చేయాలి'

పలు పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

తెలంగాణ ప్రభుత్వం చపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాత మదు సుధన్ అన్నారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఆయన సొంత గ్రామమైన తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం,ప్రజా పంథా,కాంగ్రెస్ పార్టీలకి చెందిన కార్యకర్తలు,నాయకులు గురువారం తాత మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఆయన బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ప్రతి కార్యకర్త ఎమ్మెల్యే కందాళ గెలుపు కొరకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, చామకూరి రాజు,పరికపల్లి చంద్రశేఖర్,మంచా నాయక్,చింత నిప్పు కృష్ణ చైతన్య, ఎంపీటీసీ సభ్యులు పులుగుజ్జు వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు 'ఏకలవ్య' విద్యార్థులు

నవతెలంగాణ-చర్ల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ఏకలవ్య మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీలలో చక్కని ప్రతిభ కనభరచి రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల తెలిపారు. త్వరలో కరీంనగర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన వర్శ పవన్ సాయి, మద్దెల రాజా మురళి విద్యార్థులుకు ఆర్ సి ఓ డేవిడ్ రాజు, ప్రిన్సిపల్ శకుంతల, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకటేశ్వర్లు, పిఈటి అరుణ ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

కార్తీకమాసం శబరిమల యాత్రకు టిఎస్ ఆర్టీసీ అద్దె బస్సులు

నవతెలంగాణ-వైరాటౌన్

కార్తీకమాసంలో శబరిమలకు వెళ్లే భక్తులకు టిఎస్ ఆర్టీసీ అద్దె ప్రాతిపదికన బస్సులను సమకూర్చుతుంది. ఇటీవల కాలంలో టిఎస్ ఆర్టీసీ 700లకు పైగా కొత్త హైటెక్ బస్సులను సమకూర్చుకున్నది. సుశిక్షితులైన డ్రైవర్‌లతో భద్రమైన ప్రయాణానికి అవకాశం కల్పిస్తుంది. శబరిమలకు బస్సు అద్దెకు బుక్ చేసుకున్న వారికి బస్సులో 5మందికి ఉచిత ప్రయాణం కల్పిస్తుంది. ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట మనుషులకు, సీట్ సౌకర్యం లేకుండా ఒక అటెండెంట్‌కు ఉచిత ప్రయాణం అవకాశం కల్పిస్తుంది. బస్సు బుక్ చేసిన ఒక గురు స్వామికి ఉచిత ప్రయాణంతోపాటు ఒకటి కంటే ఎక్కువ బస్సులను బుక్ చేస్తే ఆ అదనపు బస్సులపై ప్రయాణ రోజులకు, రోజుకు 300 రూపాయల పారితోషకం సైతం ఇవ్వడం జరుగుతుందని, భక్తులు టిఎస్ ఆర్టీసీ అందించే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం తెలిపారు. వివరాలకు మధిర డిపో బుకింగ్ క్లర్క్ టిసిఎన్.రెడ్డి – 7382858498, డిపో మేనేజర్ – 9959225961లను సంప్రదించాలని తెలిపారు.

కార్యాలయంలో మూలుగుతున్న మేరీ మట్టి

నవతెలంగాణ-వేంసూరు

నా దేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా 26 గ్రామపంచాయతీలో సేకరించిన మట్టి కుండలు ఎంపీఓ గదిలో నెలల కాలంగా మూలుగుతున్నాయి. ఎన్నికల కోడ్ అమలలో ఉన్నప్పటికీ గదిలోని జాతీయ జెండాలతో కట్టిన మట్టి కుండలు ఉండటం పట్ల అధికారుల పనితనానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఈ విషయంపై ప్రధాన పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అశ్వాపురం

నేడు మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పాలకవర్గ సభ్యులు సర్పంచుల తో పాటు అధికారులు గడచిన మూడు నెలల కాలం పాటు ప్రగతి నివేదికలను తీసుకొని సకాలంలో సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

4న నియోజకవర్గ స్థాయి అత్యవసర సమావేశం

నవతెలంగాణ - అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు,శాఖా కార్యదర్శుల విస్తృత సమావేశం నవంబర్ 4 (శనివారం) ఉదయం 10 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించబడుతుంది అని కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య గురువారం తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొంటారు అని అన్నారు.ఎన్నికల సమయం అయినందున,నామినేషన్ లు గడువు ప్రారంభం కావడంతో సమయాభావం నేపథ్యంలో అత్యవసరంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి హాజరు కావాల్సిన సభ్యులంతా తప్పక హాజరయ్యేలా పార్టీ మండల కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకొని అంతా హాజరయ్యేలా చూడాలని కోరారు.

13వ వార్డులో బీఆర్ఎస్ లో పలువురు చేరిక

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మాదినేని రామనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాదినేని రాము 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరి వచ్చిన తర్వాత బాణోత్ మదన్ లాల్ ను తేనీటి విందుకు ఆహ్వానించి ఆయన అనుచరులను బీఆర్ఎస్ పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జునరావు, పసువులేటి మోహనరావు, వనమా విశ్వేశరరావు, డాక్టర్ కోటయ్య, మాది నేని సునీత, భూమాత కృష్ణమూర్తి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి, బానోత్ సక్కుబాయి, మాదినేని దుర్గాప్రసాద్, దొంతేబోయిన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మేడూరి రామారావు, చిలకా కోటయ్య, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, ఆదూరి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.